# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 21 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## బంజారాలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్



వివరాలు మెయిన్‌లో...

## చీఫ్ మినిస్టర్స్ కప్–2025 ఎడిషన్–2 ప్రారంభం

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే,ఎంపీ..



**ప్రజాపక్షం/హనుమకొండ :** “రూరల్ టు గ్లోబల్ – క్రాఫ్టింగ్ ఛాంపియన్స్” నినాదంతో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్–2025 (ఎడిషన్–2) క్రీడోత్సవాన్ని హనుమకొండలోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే వారికి ఈ వేదిక దోహదపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్,ఏసీపీ ,క్రీడాకారులు, కోచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు ,అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం పత్తిపాక తండాలో బోడ రజిత లక్ష్మణ్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ గృహం నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కేవలం గోడల సమహారం కాదని, అది ఒక కుటుంబానికి భద్రత, భరోసా, భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వ కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ నాయక్, నర్సంపేట కోర్టు ఏజిపి న్యాయవాది బండి శివకుమార్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు లావుడ్యా సామ్యానాయక్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి బోడ ప్రవీణ్, బొల్లబోయిన, సురేష్, రామారపు కొంగర దినేష్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఎంఎల్‌ఏకు ఘన స్వాగతం పలికి, తమ ప్రాంత అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గృహ ప్రవేశం పత్తిపాక తండాలో ఉత్సాహ వాతావరణాన్ని నెలకొల్పింది.



## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :జిల్లాలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు భూ సేకరణపై రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, నేషనల్ హైవే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని, పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పిఓ తదితరులు పాల్గొన్నారు.



## గిట్టుబాటు ధర లేక ... ఉచితంగా టమాటాలు పంపిణీ...

కొత్తగూడ వారాంతపు సంతలో ఫ్రీగా పంచిపెట్టిన టమాటా రైతులు

గిట్టుబాటు ధర లేక రైతు కన్నీళ్లు

మానవత్వంతో స్పందించిన టమాట రైతులు





**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రంలోని శుక్రవారం సంతలో హృదయాన్ని కలిచి వేసే ఘటన చోటుచేసుకుంది.మార్కెట్‌లో టమాటకు గిట్టుబాటు ధర లేక తీవ్రనిరాశలో ఉన్న రైతులు తమ బాధను మానవత్వంగా మార్చి ప్రజల మనసులు గెలుచుకున్నారు.గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన టమాట రైతులు పోగుల కొండ సారయ్య పాల్తీయ మోహన్ గుజ్జ సరేందర్ మూడు ఎకరాల్లో సాగుచేసిన టమాట పంటను మార్కెట్‌కు తీసుకు వచ్చారు. అయితే ఆశించిన ధర రాకపోవడంతో పంటను విక్కయించడం సాధ్యం కాకపోయింది ఇప్పటికే సాగుకు చేసిన ఖర్చులు తీరని పరిస్థితి నెలకొంది.తీవ్రనిరాశలో ఉన్నప్పటికీ రైతులు వెనుకడుగు వేయలేదు తమ కష్టానికి వచ్చిన మొత్తం టమాట పంటను అక్కడికి వచ్చిన ప్రజలకు ఉచితంగా పంపిణి చేశారు.ఈదృశ్యం సంతకు వచ్చిన వారిని భావోద్వేగానికి గురి చేసింది.రైతుల నిస్వార్థతను చూసి పలువురు ప్రశంసలు కురిపించారు.పంట పండించడానికి నెలల తరబడి చేసిన శ్రమకు సరైన ధర లభించకపోవడం రైతుల దయనీయ పరిస్థితి మరోసారి స్పష్టంగా చూపించింది. మార్కెట్ వ్యవస్థలో లోపాలు ధరల నియంత్రణ లేకపోవడం వల్ల రైతులు ఎంతటి కష్టాలు పడుతున్నారో ఈ ఘటన అద్దం పడుతోంది. ఈసంఘటన నేపథ్యంలో ప్రభుత్వం,సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకొవాలని స్థానికులు కోరుతున్నారు. రైతులకు మద్దతు ధర మార్కెట్ సదుపాయాలు మెరుగుపడితేనే ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు రైతుల ఉదారత మానవత్వానికి మాదిరిగా నిలుస్తుంటే మరోవైపు వ్యవసాయ రంగం ఎదుర్కోంటున్న సంక్షోభాన్ని ఈఘటన మరోసారి వెలుగులోకి తీసుకువచ్చింది.

# స్టేషన్ ఘనపూర్‌ను మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్ పూర్ :** వచ్చే 5ఏళ్లలో మనం దరం కలిసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వ సభ్య సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని మాడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వచ్చే 5ఏళ్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయయాలని అందుకు ప్రజలు, అధికారులు సహకరించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. సోమవారం నాటికి పారిశుద్ధ్య కార్మికులకు 3నెలల జీతం అందించనున్నట్లు తెలిపారు. వచ్చే 2,3 నెలల్లో పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు అన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ఎక్కడైనా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత నిధులు వస్తాయి కానీ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మాత్రం ముందుగానే 50కోట్ల రూపాయల నిధులు వచ్చాయని అన్నారు. ఈ 50కోట్ల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం తోపాటు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలు పై కూడా దృష్టి సారించాలని తెలిపారు. అందరం కలిసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అడిషనల్ కలెక్టర్ పింకేష్, ఆర్డీఓ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం

**ప్రజాపక్షం/రాయపర్తి:**పని చేస్తే గాని పూట గడవని కుటుంబానికి పెద్ద ఆపద వచ్చింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చావు బతుకుల మధ్య ఉన్న కుటుంబ పెద్దను కాపాడుకోవడం కోసం కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన పూస సతీష్(35) రెండు రోజుల క్రితం పనిలో భాగంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం కావడంతో హనుమకొండలోని గార్డియన్ హాస్పటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం గార్డియన్ హాస్పటల్ వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఏఐజి హాస్పటల్‌కు తరలించారు. వైద్యుల వైద్య పరీక్షలు చేసిన తర్వాత బ్రెయిన్ సర్జరీ చేయాల్సి ఉందని అందుకు గాను రూ.30లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సతీష్ వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్నాడు. అతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దను కాపాడే ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటున్నారు. సహాయం చేయాలనుకునే దాతలు 9912552897, 6300370245 నెంబర్లలలో సంప్రదించాలని కోరారు.

# శ్రీశైలం కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:**హన్మకొండ జిల్లా కమలాపూర్ ఎంజెపి బిసి రెసిడెన్షియల్ కళాశాల తరగతి గదిలో గుండెపోటుతో మృతి చెందిన డాక్టర్ ఎన్. శ్రీశైలం కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి పక్షాన బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటి కార్యదర్శి ఐఎఫ్ఎస్ సైదులును రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగరావు, రాష్ట్ర ఆకాడమిక్ సెల్ కమిటి సభ్యులు ఎం. రామాచారి, శ్రీశైలం కుమారుడు సాయికృష్ణ కోరినట్లు తెలిపారు.

# మహిళా న్యాయవాదుల సదస్సు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అవనిలో సగమైన మహిళలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కుంటున్న న్యాయ వ్యవస్థలో కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యలపై ఈ నెల 28న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగు మహిళా న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మహిళా న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణలు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులతో కలసి శుక్రవారం సదస్సు గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదుల సదస్సుకు ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, విశిష్ట అతిథులుగా జస్టిస్ తిరుమలదేవి ఈడ, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐఎల్ పిఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే హాజరవుతారని, భారతీయ న్యాయ వ్యవస్థ దాని పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు వారి వృత్తి పరమైన అభివృద్ధి పరిష్కారాలలో ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై హై కోర్టు రిటైర్డ్ జడ్జి జి రాధారాణి సందేశం ఇస్తారని తెలిపారు. వరంగల్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిల్ల రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్ గౌడ్, హనుమకొండ బార్ కన్వీనర్ పూసపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు చింత సాంబశివరావు, సి మల్లేష్, సుందర్ రామ్, రమాదేవి, ఉమా గౌడ్, శ్రీలత, అన్నపూర్ణ, అనిత, రాధిక, సుప్రజ, సుల్తానా, పద్మ యాదవ్, సంధ్య, జయశ్రీ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ నర్సింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరరీ వనజరెడ్డి ముఖ్యఅతిథులగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతరం కృషి ఉంటే విజయం తప్పక సాధిస్తారని, విద్యార్థులు లక్ష్య సాధనకై కృషి చేయాలన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోని, అధ్యాపకులు చెప్పే విషయాలను సరిగ్గా అర్థం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, బాలాజీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భానురేఖ, ఏఓ సురేష్, కళాశాల అధ్యాపకులు స్వర్ణలత, అనూష, ప్రియాంక, కావ్యాంజలి, పూజ, మేఘన,నస్రీన్ పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి అంజిరెడ్డిని కలిసిన హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ కమిటీ

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**హైదరాబాద్‌లోని గ్రాడ్యుయేషన్ ఎన్నికలలో కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు అంజిరెడ్డిని కలిసారు. ఈ నెల నుండి మొదలవుతున్న అసెంబ్లీ సమావేశాలు, శాసనమండలి సమావేశాల నందు తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ హాస్పటల్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ వ్యవస్థను ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందేలా కార్పొరేషన్‌ల ఏప్రిల్ నెల నాటి నుండి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ని ఐఎఫ్ఎంఐ( ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం) ద్వారా కార్పొరేషన్‌లో తీసుకున్న విధానం లాగానే మమ్మలను 17800 మంది కార్మికులను కూడా ఐహెచ్ఎఫ్ఎంఎస్ నుండి తొలగించి ప్రభుత్వం ద్వారానే గుర్తింపు పొందెలా జిఓను ఏర్పాటు చేసే విధంగా తమకు శాసనసభలలో మా సమస్యను వివరించాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కుర్రి సైదయ్య కోరారు. రాష్ట్ర కమిటీ ఎస్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్, రాష్ట్ర ఎస్‌పిఎస్ కోశాధికారి పత్తిపాటి శ్రీనివాస్, పేషెంట్ కేట్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ మెడికల్, హెల్త్ అసోసియేషన్ ఎప్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గొర్రె నాగరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు ఈదునూరి అనిల్ కుమార్, తదితరులు వివిధ జిల్లాల నుండి సభ్యులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం /దుగ్గొండి :** దుగ్గొండిలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం సందర్శించారు. పాఠశాలకు పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి , విద్యా వాతావరణాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, నూతన వంటశాల, భోజనశాల, సైన్స్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్, గ్రంథాలయం, బాలురు, బాలికల మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు , పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పీఎంశ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలన్నారు. వంటశాల సమీపంలోని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నూతన భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ విద్యార్థుల భోజనానికి సద్వినియోగం చేయాలని తెలిపారు. క్రీడా సామగ్రిని సక్రమంగా ప్రదర్శించి విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని, పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లు పెట్టి క్యూ ఆర్ కోడ్లతో లేబుల్ చేయాలని, "ఒక విద్యార్థి ఒక మొక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. . ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత మరియు నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా పీఎంశ్రీ పథకం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. వేణుగోపాల్, ప్రధానోపాధ్యులు సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కెజిబివి స్కూల్‌కి కంప్యూటర్ల బహుకరణ




**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని కెజిబివి పాఠశాల హెచ్ఎం సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న స్వాతి, సీఎస్ఆర్ కో ఆర్డినేటర్ నాగరాజు పాఠశాలకు కంప్యూటర్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిస గౌసియా, ఉపాధ్యాయులు ఉపేంద్ర, కవిత, సంధ్యారాణి, సరస్వతి, ఉషారాణి, స్వరూప, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో 'అడ్వాన్స్‌డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్స అందించేందుకు "అడ్వాన్స్‌డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్"ను ప్రారంభించారు. ఈ క్లినిక్‌లో వెన్నునొప్పి, నరాల నొప్పి, మోకాళ్ల నొప్పి, క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించబడతాయని ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ క్లినిక్‌కు స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వాసు ప్రకాష్, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ దీపక్ నాయకత్వం వహిస్తున్నారని, వారు ప్రతి రోగిని సమగ్రంగా పరిశీలించి, వారి పరిస్థితికి అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికను రూపొందిస్తారని తెలిపారు. అవసరమైతే సంబంధిత స్పెషాలిటీ విభాగాల సహకారంతో చికిత్స అందించబడుతుందని తెలిపారు. ఈ క్లినిక్‌లో తీవ్రమైన వెన్నునొప్పి, చేతులు లేదా కాళ్లకు వ్యాపించే నరాల నొప్పి, వెన్నెముక సమస్యల వల్ల కలిగే మొద్దుబారడం లేదా బలహీనత, దీర్ఘకాలిక మోకాళ్ల నొప్పి, క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులకు చికిత్స అందించబడుతుందని తెలిపారు. అదనంగా, క్యాన్సర్ నొప్పితో బాధపడుతున్న రోగుల సౌకర్యం, జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి పెయిన్, ప్యాలియేటివ్ మెడిసిన్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.శస్త్రచికిత్సకు అనుకూలం కాని రోగులు, శస్త్రచికిత్స చేయించుకోవాలనుకోని వారు, ఇప్పటికే శస్త్రచికిత్స చేసినప్పటికీ నొప్పి కొనసాగుతున్న వారు, క్యాన్సర్ నొప్పికి సహాయక చికిత్స అవసరమైన రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఈ క్లినిక్‌లో అడ్వాన్స్‌డ్ నాన్ సర్జికల్, మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలు, ముఖ్యంగా రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి ఆధునిక చికిత్సలు, సమగ్ర పెయిన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అందించబడతాయని వారు తెలిపారు.



## గాయిటర్ వ్యాధి గురించి అవగాహన కల్పించిన హెల్త్ సిబ్బంది

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలంలోని కౌసల్యదేవిపల్లి ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల్లో సబ్ సెంటర్ హెల్త్ సిబ్బంది శుక్రవారం గాయిటర్ వ్యాధి లక్షణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా హెల్త్ సిబ్బంది స్కూల్లో చదువుతున్న612సంవత్సరాల బాల,బాలికల ఇంటి వద్ద ఉప్పు శాంపిల్లను సేకరించారు.సేకరించిన ఉప్పు శాంపిల్లను టెస్టింగ్ కిట్లు ద్వారా అయోడిన్ పీపీఎం సూచికను రిజిస్టర్లో నమోదు చేశారు.ప్రతి ఐదుగురి విద్యార్థుల్లో ఒకరి ఉప్పు శాంపిల్ను జిల్లా కేంద్రంలోని హాస్పిటల్కు పంపించారు.కార్యక్రమంలో ఎంఎల్హెచ్పిలు అంజలి,అన్వేష్,సూపర్వైజర్ సుజాత,ఏఎన్ఎంనిర్మల,టీచర్లుపాల్గొన్నా రు.

## బాధిత కుటుంబానికి ఝాన్సిరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:**మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన సాక్షి తెలంగాణ స్టేట్ బ్యూరో మల్లికార్జున్ రెడ్డి తల్లి మధురమ్మ ఇటీవల మృతిచెందడంతో శుక్రవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులున్నారు.

## 23న సేవాలాల్ మహారాజ్ జయంతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 23న పాలకుర్తిలో అధికారికంగా నిర్వహించే నియోజకవర్గస్థాయి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని స్టేషన్ఘనపూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల విజయవంతం కోసం గిరిజన నాయకులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, తహశీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేదవతి, గిరిజన నాయకులు సురేష్ నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు అందజేత



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నామని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సంస్థ అధిపతులు సుధా నారాయణమూర్తి ఆశయాల మేరకు హైదరాబాద్లో పనిచేస్తున్న రాపాక నాగరాజు, స్వాతి దంపతులు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మూడు కంప్యూటర్లను బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, లయన్ డా. ప్రమోద్కుమార్, సంతోష్, జగదీష్, రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మార్చిలో ప్రారంభమయ్యే ఎస్ఎస్సి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి వి.రాజేశ్వర్ పరీక్షా నిర్వాహకులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐడిఓసిలోని మార్చిలో జరగబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సిఎస్, డిఒలతో జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశంతో పాటుగా 45 పరీక్షా కేంద్రాలకు గాను 45 చీఫ్ సూపరింటెడ్లు, 45 డిపార్ట్మెంట్ ఆఫీసర్ లకు ఒక రోజు ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ఎస్సి పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా ,పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని 45 పరీక్ష కేంద్రాల్లో శుభ్రత, తాగునీటి సదుపాయం, సిసిటివి, ట్యూబ్ లైట్ , టాయిలెట్ ,డ్యూయల్ బెంచీలు వాటర్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా, సీలింగ్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెంటర్ల సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ విదించబడుతుందని , జిరాక్స్ సెంటర్లు మూసివేయబడతాయని, సెంటర్ లోకి ఎట్టి పరిస్థితులలో సిఎస్ గాని డిఓ గాని ఇన్విజిలేటర్ గాని విద్యార్థులు, విధులలో పాల్గొనే ఎవరైనా సెల్ ఫోన్ గాని, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ గాని సెంటర్లోకి తీసుకుపోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ మండల శ్రీరాములు డిఎస్ఓ అప్పారావు. డిసిఈబి సెక్రెటరీ బాలాజీ, అన్ని మండల విద్యాశాఖ అధికారులు, సి ఎస్ ,డి ఓ లు కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఆవరణలో సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పార్లమెంట్ ఆవరణలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్లో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బంజారా లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్హెచ్పిఎస్, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ ఉత్సవాల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10వేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని, గిరిజనుల చిరకాల డిమాండ్లను పరిష్కరించాలని, ఆయన జయంతిని దేశవ్యాప్తంగా అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గణేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న నాయక్, నాయకులు ఇందల్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు ముందంజ



**ప్రజాపక్షం/జఫర్గఢ్:** పూర్వకాలం నుండే ఆర్యవైశ్యులు సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తున్నారని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు పొట్టి శ్రీనివాస్ అన్నారు. ఆర్యవైశ్య అనుబంధ జఫర్గఢ్ మండల వాసవి క్లబ్, వనిత క్లబ్ పీఎస్టీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత పేరు మీద ఏర్పాటైన వాసవి క్లబ్ దేశ విదేశాలలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నాయని వివరిస్తూ, సేవా కార్యక్రమాలను చేపట్టడంలో ఆర్యవైశ్యులు ముందుంటారన్నారు. వాసవి క్లబ్ మండల శాఖ అధ్యక్షులుగా రేవూరి శ్రీనివాస్, కార్యదర్శిగా బజ్జూరి సుధీర్, కోశాధికారిగా ఇమ్మడి అనిల్, మహిళా పీఎస్టీలుగా దొడ్డ ఉమ, దాంశెట్టి స్రావ్య, అంచూరి కమల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్కుమా ర్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయ్కుమార్, రామ ఉ పేందర్, రవీందర్, ఆమారావు, శ్రీరాం, కుమార్, రవీంద ర్, పి రవీందర్, వరుధిని, అనూజ, లావణ్య, స్నేహలత, యుగంధర్, కృష్ణమూర్తి, సోమన్న, ఇమ్మడి అశోక్, గండె సోమన్న, బోనగిరి శ్రవణ్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మేజర్ గ్రామపంచాయతీలో గ్రామసభ

### అభివృద్ధి పనులపై సర్పంచ్ వివరణ



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాదద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని గూడూరు మేజర్ గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు,సమావేశానికి పంచాయతీ కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఉపాధిహామీ పై సమీక్ష నిర్వహించారు గత రెండు నెలల కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు సాధించిన ప్రగతి అంశాలపై సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ సభ్యులు వివరించారు.. అనంతరం సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ మాట్లాడుతూ అంగడి ప్రాంతంతో సిసి రోడ్లు గ్రామంలోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. రోడ్లు డ్రైనేజీలు పారిశుధ్య పనులు తాగునీటి సౌకర్యాల మెరుగుదలతో పాటు ఇతర ప్రజా అవసరాలకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు విజయవంతంగా కొనసాగుతున్నన్నారు.అలాగే గత రెండు నెలల కాలంలో ప్రభుత్వ వివిధ పథకాల కింద గణనీయమైన నిధులను సమీకరించి గూడూరు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించామని తెలిపారు. గ్రామప్రజల సహకారం పాలకవర్గ సభ్యులు సమన్వయంతో గూడూరును ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే దిశగా ముందుకెళ్తున్నామని ఆమే పేర్కొన్నారు. అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి గ్రామపంచాయతీ సభ్యులు అధికారులు గ్రామ పెద్దలు సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాలీబాల్ జాతీయ జట్టుకు క్రీడాకారులు ఎంపిక..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామానికి చెందిన రాచమళ్ల శృతి,మందుల మమతలు జాతీయ వాలీబాల్ జట్లకు ఎంపికయ్యారు.మందుల మమత ఈ నెల 16 నుండి 19 వరకు నిజామాబాద్లో జరిగిన యూత్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని వరంగల్ జట్టు తరుపున ఆడి ద్వితీయ స్థానం పొందడం వల్ల జాతీయ జట్టుకు ఎంపికైంది. ఈపోటీలు ఒడిశా రాష్ట్రంలో జరగనున్నయి.కాగా మరో క్రీడాకారిణి రాచమళ్ల శృతి 46వ జాతీయ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించనుంది.ఈ పోటీలు ఈ నెల 24నుండిమార్చి 1వరకు పశ్చిమబెంగల్ రాష్ట్రంలో జరగనున్నయి.ఈ సందర్భంగా ఇద్దరు క్రీడాకారులు తమ గ్రామం నుండి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల వంగాల చారిటబుల్ ట్రస్ట్ ప్రవీణ్రెడ్డి,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన శేరు నర్సింహారెడ్డి అనారోగ్యానికి గురై వరంగల్ లోని ప్రైవేట్ ఆసుపత్రి ఐసీయులో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామానికి కొంతమంది యువకులు బుచ్చంపేట అప్ డేట్ గ్రామ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయగా స్పందించిన గ్రూపు సభ్యులు గ్రామ ప్రజలు స్పందించి దాతల ద్వారా సేకరించిన నగదు 53,500 రూపాయలను శుక్రవారం బాధితుడికి షేరు నర్సింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ, తన ఆరోగ్యం బాగుపడటం కోసం ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల సమ్మయ్య, సామ మల్లారెడ్డి, పగిడిపెల్లి చంద్రం, పల్లె శోభన్ బాబు, గడ్డం నవీన్, కాటూరి నాగయ్య, మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, పన్నాల కొండల్ రెడ్డి, పిట్టల బాలకృష్ణ, మెట్టు కవిత, బంటు లక్ష్మి, మండల రమేష్, పూజారి యాకంతం, అన్వర్ అలీ, కిరాణం పాల్గొన్నారు.

## జనగామలో సందడి చేసిన నిధి అగర్వాల్



**ప్రజాపక్షం/జనగామ:**సినీ నటి నిధి అగర్వాల్ శుక్రవారం జనగామలో సందడి చేశారు. కాంచపురం సిబిఆర్ షాపింగ్ ఓపెనింగ్కు వచ్చిన అభిమానులను చూసి కేరింతలు కొట్టారు. జనగామలోని డిసిపి కార్యాలయానికి సమీపంలో కాంచిపురం సిబిఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేయగా శుక్రవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ జనగామలోనూ కాంచిపురం పట్టు వస్త్రాలు లభించనున్నాయన్నారు. హైదరాబాద్, వరంగల్ తరహాలో జనగామలోనూ పట్టు వస్త్రాల విక్రయ షాపింగ్ను ప్రారంభించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. నిధి అగర్వాల్ వస్తుందన్న సమాచారంలో అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. వారందరికి అభివాధం చేయడంతో పాటు ఫోటో దిగారు. ఐ లవ్ జనగామ అంటు సందడి చేయడంతో అభిమానులు కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బాలమణిలో పాటు నిర్వాహకులు భాస్కర్రెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మైనార్టీల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పథకాలు ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయ పథకం కింద రెండు ముఖ్యమైన పథకాలను 202526 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి తీసుకొచ్చినట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమాధికారి బి విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కా కాశా ముస్లిం వర్గానికి టూల్ కిట్లు, జనరేటర్ల పంపిణి, మైనార్టీ యువతకు ఈ స్కూటర్ల పంపిణిని ప్రారంభించినట్లు తెలిపారు. ఆన్లైన్లో వచ్చే నెల 1వ తేదీలోగా దరఖాస్తు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన తుర్కా కాశా ముస్లిం, మైనార్టీ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## స్వయం సహాయక సమైక్య భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మహిళా సంఘాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని పాపన్న పేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేట లో యన్ఆర్ ఈ జీఎస్ 10లక్షల నిధుల తో రెండు స్వయం సహాయక సంఘా భవన నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధి కోసం ఉపాధి తోపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో కృషి చేస్తుందన్నారు. పార్టీ అధ్యక్షుడు రాములు, ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, వార్డు సభ్యులు రాజు మాజీ ఉప సర్పంచ్ కలీం, నాయకులు సత్య గౌడ్, సంగమేశ్, శివయ్య, వివోఏ లు, మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలం పోతానశెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి ,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు. దవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి పలికి,విషయ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు టీవీ, ఫోను, సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండల పరిధిలో ని ఎల్లుపేట లో ని రైతు వేదిక కేంద్రం నందు శుక్రవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంసేంద్రీయ వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త శ్రీనివాస్ రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మన ఆరోగ్యం కోసం నేల ఆరోగ్యం కూడా ముఖ్యమని, అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. రైతులు క్రిమిసంహారక మందులు వాడకుండా స్వయంగా సేంద్రీయ ఎరువులు తయారు చేసుకోవడం ఎలా అనే విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ఇంటి వ్యర్థాలు మరియు పరిసర ప్రాంతాల్లో లభించే సేంద్రియ పదార్థాలతో వర్మీ కంపోస్ట్ తయారు చేసి ఉపయోగించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంలో భాగంగా వర్మీ కంపోస్ట్, అగ్ని హస్త్రం, బ్రహ్మస్త్రం, వావిలాకు కషాయం, వేపనూనె, ఆవు మూత్రం, ఆవు పేడతో ఎరువులు తయారు చేసి పంట పొలాల్లో వినియోగించే విధానాలను తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. రైతు నమోదు, వ్యవసాయ యంత్ర పరికరాలు, యూరియా బుకింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ అధికారి హరీష్, ఏఇఓ మీనా కుమారి, గ్రామ సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## భవనాలు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికై శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్,నగరం గ్రామంలో మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి మరియు నగరం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికై భూమి పూజ చేసి అనంతరం మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు నాటి అంజమ్మ లక్ష్మా గౌడ్,అంతంపల్లి సుశీల సురేష్ బాబు,ఎంపిడిఓ రాజిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శరత్, సైట్ ఇంజనీర్ రవీందర్, చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో రాజు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన భవనాలను త్రిక గర్జన పనులు ప్రారంభం చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్మాణంలో ఎలాంటి ఒక తోకలు లేకుండా నాణ్యమైన భవనాలు నిర్మించి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల ఉపసర్పంచ్ దేవరాజు యాదవ్,నాజం, పంచాయతీ కార్యదర్శి మొహ



మ్మద్ ఆరీఫ్ హుస్సేన్, మమత, వార్డు మెంబెర్స్ రేణుక,అమృత, నవీన్, కనకవ్వ, మమత, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్దిరాములు, మాజీ ఎంపీటీసీ రవి, మహిళా సంఘ సభ్యులు హేమలత, నాగరాణి, నందిని, భాగ్య లక్ష్మి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణి, టీచర్స్ వెంకటేష్, కల్పన, స్రవంతి, సులేమాన్, రాజు కిషన్, నరేష్ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## పని వద్ద ఫోటోల విధానం రద్దు చేయాలి

### పాత పద్ధతుల్లో పనులు కల్పించాలి

### కూలిల డిమాండ్..?

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో డి బిఎఫ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కూలీల లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా డి.బి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుందని, కూలీల గొంతును నొక్కేందుకే వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను తీసుకువస్తుందని, బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి,ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు కూలీలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నిజాంపేట మండలం రజాక్ పల్లి ఖాసీంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను పూర్తిగా తీసివేస్తూ పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యదవిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో వామపక్షాలు, సామాజిక శక్తుల తీవ్రమైన ఒత్తిడితో వచ్చిMGNREGAనను తీసివేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు. కూలీలకు పని హక్కులను కల్పించిన



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాబోతుందన్నారు. దేశంలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఐక్య పోరాటం చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నార న్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించుకొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. కూలీలు మాట్లాడుతూ పాత పద్ధతి తోనే పనులు కల్పించాలి. ఫోటోలు విధానం తీసివేయాలి, పనిచేసిన వారం రోజులలో డబ్బులు ఇప్పించాలి, జాబ్ కార్డులో కొత్త పేర్లు చేర్చాలి, నూతన జాబు కారులు అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి, ఉపాధి హామీ కూలీలు మహిళలు పాల్గొన్నారు.

## మంచినీటి ఇబ్బందులు తీర్చడం కోసమే బోరుబావులు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మంచినీటి ఇబ్బందులు తీర్చడం కోసమే తన సొంతంగా బోరుబావులు వేయించడం జరుగుతుందని తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలు, గిరిజన తండాల ప్రజల మంచి నీటి ఇబ్బందులను తీర్చడం కోసమే బోరును వేయించడం జరిగిందని అన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా మల్లుపల్లి గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందుకువచ్చిన దాత, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్గుప్తాకు గ్రామ పంచాయతీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మల్లుపల్లి సర్పంచ్ కెతావత్ నరేష్, ఉపసర్పంచ్ విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్గౌడ్, వార్డుస



భ్యులు సబిత, పద్మ, గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దేవుని స్వామి, జేసీబీ పిట్ల సత్యనారాయణ, రాజేష్, కెతావత్ హరిచంద్, కెతావత్ హటియ, తుకారం, దేవుని మహేష్, రమేష్, సాయి, గోపాల్, రవి, రాజు, అమృ తదితరులు ఉన్నారు.

## ఘనం గాసేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలి

### ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆకట్టుకున్న విద్యార్థినిల నృత్యాలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం వద్ద అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై మాట్లాడారు. బంజరుల జీవితాల్లో మార్పు రావాలి అని సేవాలాల్ మహారాజ్ పోరాటం చేశారన్నారు. ధర్మ రక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు యువత సమాజ సేవ చేసేందుకు



ముందుకు రావాలని సేవాలాల్ మహారాజ్ యువతకు సూచించారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు పెద్దపీట వేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. నర్సాపూర్ లో ఎస్టి కమ్యూనిటీ హాల్ జగదాంబ మాత మందిర పనులు అసంపూర్తిగా నిలిచిపోయినందున అందుకు తన వంతు సహాయంగా రెండు లక్షలు విరాళంతో పాటు 20 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆమె తెలిపారు.

## అక్షయపాత్రగా... వర్ధిల్లుతున్న శ్రీ విద్యాధరి క్షేత్రం



**ప్రజాపక్షం / గజ్వేల్:** శ్రీ విద్యా సరస్వతి స్వరూపమైన శ్రీ అన్నపూర్ణాదేవి సంపూర్ణ ఆశీస్సులతో భక్తులకు నిరంతరం మహా ప్రసాదాన్ని అందజేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. వర్గల్ క్షేత్రానికి అనుబంధంగా నిర్మించిన శ్రీ విద్యా సరస్వతి అన్న ప్రసాద వితరణ (మహా భోజనశాల) కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీ విద్యా సరస్వతి అమ్మవారు భక్తుల పాలిట కొంగుబంగారంగా, కల్పతరువే కాకుండా ఆధ్యాత్మిక భావనలకు ఉద్దీపనగా విలసిల్లుతోందని స్పష్టం చేశారు. విశ్వంలోని జీవులందరికీ పోషణ బాధ్యతలు చూసే శ్రీ అన్నపూర్ణ దేవి కాగా, అన్న అంటే ఆహారం, పూర్ణ అంటే సంపూర్ణమని, ఆకలి తీర్చే శక్తికి ప్రతీక అని గుర్తు చేశారు. ముఖ్యంగా అమ్మవారి ఆశీస్సులు, దాతల సహకారంతో ఈ పుణ్యక్షేత్రం విలసిల్లుతుండగా, తెలంగాణ జిల్లాల్లోనే సుప్రసిద్ధ ఆలయంగా తీర్చిదిద్దాలన్నది తమ ముందున్న లక్ష్యమని ఆయన వివరించారు.

## మృతుని కుటుంబానికి కంఠారెడ్డి చేయూత



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బక్కోల పోచయ్య గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా చనిపోవడం జరగింది. గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకొని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి మృతుని ప్రతిని కుటుంబానికి 5000/ రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జోగెల్లి రాజు ఉప సర్పంచ్ శ్యామల, శివరాములు, వార్డు సభ్యులు రేణుక, మహిపాల్, లక్ష్మన్, హాజీ, కనకరాజు, యువజన నాయకులు విరేష్, నరేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్డి నందు మహిళా సర్పంచులకు శిక్షణ

### సర్టిఫికెట్ అందుకున్న ఏకైక ఆరేపల్లి సర్పంచ్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మహిళా సాధికారత గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ చట్టాలపై హైదరాబాద్ లోని ఎన్ఐఆర్డి నందు నాలుగు రోజుల పాటు వివిధ జిల్లాలోని మహిళా సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా మెదక్ జిల్లా నుండి పాపన్నపేట మండలం ఆరేపల్లి గ్రామ సర్పంచ్ రజిత రాజశేఖర్ ఏకైక సర్పంచ్ హాజరై శిక్షణ పొందారు. శుక్రవారం శిక్షణ పూర్తి కావడంతో అధికారులు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ, నీటి సరఫరా వీధిలైట్లు పారిశుద్ధం, అభివృద్ధి పనులు, పన్ను వసూలు, ప్రభుత్వ పథకాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంఘాలు, వంటి అంశాలపై శిక్షణ పొందడం జరిగిందన్నారు. ఈ శిక్షణ పంచాయతీ విధులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



## రోడ్డు నిర్మాణాల పేరిట భారీ బ్లాస్టింగ్‌లు

### బ్లాస్టింగలతో భయం భయంగా జీవిస్తున్న గ్రామస్తులు



ప్రజాపక్షం/మనోహరాబాద్: మండలంలోని ఘనపూర్ గ్రామ పరిధిలో పరిశ్రమల కోసం నిర్వహిస్తున్న భారీ బ్లాస్టింగ్ లపై ధర్మరాజు పల్లి గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పేలుడు శబ్దాలకు నివాస గృహాలు అదురుతూ భూకంపం వస్తుందేమో అన్న పరిస్థితిలో ప్రజలు భయం భయంగా జీవిస్తున్నారు. రోడ్ల, నూతన నిర్మాణాల పేరిట కాం ట్రాక్టర్లు చేస్తున్న బ్లాస్టింగ్ల వల్ల ధర్మరాజు పల్లి గ్రామంలో నివాస గృహాలు ధ్వంశమవుతున్నాయని, బోరు బావులు పూడిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోని తమ ప్రాణాలను,ఆస్తులను,కాపాడాలని ప్రజలు కోరారు.

### మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

రాష్ట్ర సర్పంచుల ఫారం ఉపాధ్యక్షులు శివగౌని పెంటా గౌడ్

ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేట గ్రా మంలో మహిళా సంఘం నూతన భవనం నిర్మాణం కొరకు రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు శివగౌని పెంటా గౌడ్ పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధె లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ పెంటా గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ మధు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ లక్ష్మి, పాలకవర్గ సభ్యులు తిరుపతి గౌడ్, రాజు, షేక్ షాలీమా, స్వర్ణ,గ్రామస్తులు సురేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, వెంకట్ చారి పాల్గొన్నారు.

## నేటి నుంచి జాతర ఉత్సవాలు షురూ..

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామంలో వెలసిన శ్రీమల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. జాతర ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాదవసంఘం ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్టు నిర్వహకులు శుక్రవారం తెలిపారు. మాదిరిగానే ఈ ఏడాది కూడా మల్లన్నజాతర ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించడం జరుగుతుందని, జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు, గ్రంథాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవులరాజి రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీయాదవ్, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్టు నిర్వహకులు తెలిపారు. జాతర ఉత్సవాలకు జిల్లాలోని స్వామివారి భక్తులందరు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## పదవీబాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాపక్షం/రామాయంపేట: మాయంపేట మున్సిపాలిటి చైర్మెన్‌గా ఎన్నికైన గజవాడ లావణ్య నాగరాజు శుక్రవారం పదవీబాద్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ కమీషనర్ రఘువరన్ పాలకవర్గ సభ్యులకు స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్‌లు బాద్యతలు స్వీకరించారు. వారితో పాటు కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, కొక్కు ప్రవీణ్, లంబాడి రవి, బైరం స్వప్న, చౌదరి చరిత, పుట్టి సందీప్, జంగంపల్లి శివ శంకర్‌గౌడ్, దేవుని రంజిత్, మద్దెల మాదవి రమేష్, డాకి శ్యామల స్వామిలు హాజరయ్యారు. వారికి అధికారులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా నూతన చైర్మెన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్దే ప్రదాన లక్ష్యంగా పని చేస్తామని, సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల సహకారంతో ఆదర్శమున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు సరాపు యాదగిరి, దేమె యాదగిరి, రమేష్‌రెడ్డి, చింతల స్వామి, విప్లవ్‌కుమార్, శ్రీదర్‌రెడ్డి, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, సిద్దిరాంరెడ్డితో పాటు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట పట్టణంలోని ముంపు ప్రాంతాలైన అక్కల బస్తీతో పాటు పలు ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శుక్రవారం పర్యటించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. 11వ వార్డు, 12వ వార్డు, 5వ వార్డు ప్రజలు గత వరదల సమయంలో అనేక ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. అందులో బాగంగా నాళాలను పునర్నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిదుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం జాతీయ రహదారి 765డిజిలో భూములు కోల్పోతున్న పట్టణానికి చెందినభూ బాదితులు న్యాయం చేయాలని కోరగా వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిహారం పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, పుట్టి సందీప్, దేవుని రంజిత్, లంబాడి రవి, బైరం స్వప్న, డాకి శ్యామల, నాయకులు చిట్కుల మహిపాల్‌రెడ్డి, సరాపు యాదగిరి, రమేష్‌రెడ్డి, దేమె యాదగిరి, చింతల స్వామి, విప్లవ్, చింతల యాదగిరి, సిద్దరాంరెడ్డి, సాల్మన్‌రాజు, సరాపు శ్యాం, సుంకోజు దామోదర్, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, రంగ రాజాకిషన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు వరంగా మారిన సెయింట్ మేరీస్




ప్రజాపక్షం/గజ్వేల్: గ్రామీణ విద్యార్థులకు సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల వరంగా మారిందని ట్రస్మా అధ్యక్షులు మధుసూదన్ పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ లో సిల్వర్ జూబ్లీ వేడుకలు శుక్రవారం సాయంత్రం పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డితో కలిసి రాష్ట్ర ట్రస్మ అధ్యక్షులు మధుసూదన్ ఘనంగా ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ వాతావరణంలో రెండున్నర దశాబ్దాల క్రితం ప్రజ్ఞాపూర్ శివారులో స్థాపించి కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లడం హర్షనీయమని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చక్కటి విద్యను అందించి ఎంతో మంది విద్యార్థులను ప్రోత్సహిస్తూ అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనత దక్కించుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా సెంటిమీరీస్ పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తుండడం, మంచి స్థాయిలో స్థిరపడడం వారి పనితీరుకు గీటురాయిగా నిలుస్తుందని చెప్పారు. చదువుతోపాటు ఆధునిక విద్యను అందిస్తూ గ్రామీణ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్న విద్యాసంస్థ కావడం గర్వకారణంగా ఉందని వివరించారు. గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో చక్కటి విద్యా బోధన అందిస్తున్న ఈ పాఠశాల మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఆకర్షించాయని తెలుపుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ కనబరిచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు ట్రస్మ కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, పూర్వ విద్యార్థులు డాక్టర్ విజేందర్ రెడ్డి, శాలిని, పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డి, మూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు అస్వస్థత గురి

### పాఠశాలను సందర్శించిన డిఎం హెచ్ఓ, డిఇఒ

ప్రజాపక్షం/రేగోడు : మెదక్ జిల్లా రేగోడు కస్తూర్బా విద్యాలయంలో భోజనం చేసిన పలువురులు విద్యార్థులకు అస్వస్థకు గురయ్యారు కస్తూర్బా పాఠశాలలో ఎస్ఎస్సి ఇంటర్ మార్క్స్ వెరిపికేషకోసం వెళిన ఇదరు ఉపాధ్యాయులు భోజం చేయగా అందులో రాజు వెంకటయ్యలకు వాంతులు విరోచనాలు అయినాయ శుక్రవారం రేగోడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్నారు కస్తూర్బా విద్యాలయంలో ని 25 మంది విద్యార్థులకు గాను ప్రథమ చికిత్స చేసినట్లు వైద్య అధికారి శ్వేత తెలిపారు అందులో పది మంది విద్యార్థులకు గ్లూకోస్ పెట్టించామని అన్నారు విద్యార్థులకు భోజం డైజేషన్ కాకపోవడం తోనే వాంతులు విరోచనాలు జరిగి ఉండొచ్చని వైద్యాధికారి తెలిపారు విద్యార్థిల పరిస్థితి బాగానే ఉందని అన్నారు విషయం తులుసుకున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ జిల్లా విద్యాధికారి విజయ స్థానిక తహసిల్దార్ దత్తారెడ్డి అల్లాదుర్గం సిఐ రేణుక పాఠశాలను సందర్శించిరు అస్వస్థకు గురైన విద్యార్థులను వివరాలు అడిగి తెలుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురునాథ్ కస్తూర్బా ప్రత్యేక అధికారి స్వయం ప్రభ ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నారు.



## ఎల్లమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవానికి రావాలని చైర్మన్‌కు ఆహ్వానం

ప్రజాపక్షం/నర్సాపూర్ : నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింత కుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 23 24 తేదీలలో జరగనున్నందున ఈ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ కు పట్టణంలోని ఆమె నివాసంలో చిన్నచింతకుంట గ్రామానికి చెందిన గౌడ కులస్తులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం గౌడ్, మురళి గౌడ్, రవి గౌడ్, శేఖర్ గౌడ్, పంజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లింగం గౌడ్, బిక్షపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

## అప్రమత్తతతో క్షతగాత్రుడికి ప్రాణరక్షణ

ప్రజాపక్షం మెదక్ : మెదక్ జిల్లా చేగుంట రోడ్డులోని రాజిపల్లి టర్నింగ్ వద్ద ఆటో, కారు ఢీకొన్న ఘటనలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సుధాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈఎంటీ రామవ్వ, పైలట్ రఘు క్షతగాత్రుడికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అతన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో స్పందించిన 108 సిబ్బందిని స్థానికులు ప్రశంసించారు.

## సాగులా ఆధునిక పద్ధతులు

### మండల వ్యవసాయ అధికారి స్రవంతి

ప్రజాపక్షం/మనోహరాబాద్; పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి అన్నారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో రైతు తప్పేట సాయిబాబా వెదజల్లే పద్ధతిలో వేసిన వరి నాటును శుక్రవారం వ్యవసాయ అధికారి స్రవంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట జీవన దశలు,తెగుళ్లు,పురుగుల నివారణ,పోషకాలో పాలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు విభిన్న పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడువిద్యుత్ అంతరాయం.. ప్రజలు సహకరించగలరు

### విద్యుత్ ఏఈ హైమద్ అలీ

ప్రజాపక్షం/కొల్చారం: నేడు కొల్చారంమండల పరిధిలోని అంసాన్ పల్లి పీడర్ మెయింటెనెన్స్ పనులు చేపట్టడం వలన శనివారం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం వరకు అంసన్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ ఏఈ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు, రైతులు విద్యుత్ శాఖకు సహకరించగలరని కోరారు.

## విఠల్‌నాయక్ కుటుంబానికి అండగా ఉంటా..

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని బిక్యతండా గ్రామపంచాయతీ సర్పంచ్ విజయ్‌నాయక్ తండ్రి విఠల్‌నాయక్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా శుక్రవారం సర్పంచ్ విజయ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. విఠల్‌నాయక్ మరణించడం బాదాకరమని, ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని అన్నారు. అనంతరం మల్లుపల్లి తండాలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కెతావత్ తుకారాం కుటుంబానికి మాజీ జడ్పీటీసీ మహేష్‌గుప్తా ఐదువేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మల్లుపల్లి సర్పంచ్ కెతావత్ నరేష్, ఉపసర్పంచ్ విజయ్, ఉసిరికపల్లి సర్పంచ్ సుజాతకృష్ణారెడ్డి, మండల బీసీసెల్ అద్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వార్డుసభ్యులు సబిత, పద్మ, మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దేవుని స్వామి, పిట్ల సత్యనారాయణ, రాజేష్, కెతావత్ హరిచంద్ ఉన్నారు.



# ఆర్థిక పునరావాస సహాయానికి దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఆర్థిక పునరావాస సహాయ పథకానికి సంబంధించి జిల్లాలోని ఆయా మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దివ్యాంగుల ఆర్థిక సహాయ పునరావాస పథకం కింద జిల్లాకు 14 యూనిట్లు మంజూరు కాగా ఒక్కో యూనిట్ విలువ రూపాయలు 50,000 వేలు. 100% రాయితీ ఉంటుంది. జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 38 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో శుక్రవారం దివ్యాంగులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 37 మంది దివ్యాంగులు హాజరుకాగా, వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, అర్హతలు పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్వ్యూలో డీఆర్డీఓ గీత, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న, ఏవో మెప్మా మీర్జా ఫసహత్ అలీ బేగ్ ఉన్నారు.



## సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాష్ట్రంలో సబ్బండ వర్ణాల కోసం సామాజిక తెలంగాణ లక్ష్యంగా అధినేత్రి కవిత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్ అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోపెద్దపల్లి జిల్లా జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రూపు సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం విస్మరించి ప్రచార అర్బటాలలో మునిగి తేలుతున్నాయ న్నారు. తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన రాజలేని పోరాటం చేస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి బలపరిచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను ప్రజలు గెలిపించడం శుభ పరిణమమన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో జాగృతి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పెద్దపెల్లి జిల్లాలో జాగృతి అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 13 మండలాల్లో రిజర్వేషన్లకు అనుకూలంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని స్థానిక నాయకులకు సూచించారు.అనంతరం సుల్తానాబాద్ కు చెందిన యువ న్యాయవాదులు కరుణాకర్,ప్రశాంత్ లు జాగృతి పార్టీలో చేరగా వారికీ జాగృతి కండువా కప్పి రూపు సింగ్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయం కార్యదర్శి పోన్నమనేని బాలాజీ రావు, నాయకులు బొంగాని శంకరయ్య,సలేంద్ర కొమరయ్య,ఆవుల రాజేష్ యాదవ్,నిట్టూరి కవితరాజు పాల్గొన్నారు.

## కాలింది చిత్తు కాగితాలేనా..!

### ఎంఆర్ఒ బిల్డింగ్‌పై కాగితాలు అంటిచడంపై మతలాబు ఏంటీ?

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్వో కార్యాలయంపై శుక్రవారం ఉదయం సుమారు 11గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుప్రక్కల వారు ఉలిక్కిపడ్డారు. ఈ విషయం స్థానికంగా చర్చినీయంశంగామారింది. ఈ సంఘటనపై ఆరాతీయగా, చిత్తు కాగితాలు అంటించారని, ఒకవేళ అవి చిత్తుకాగితాలే అయితే వాటిని భవనం ముందు ఖాళీ ప్రదేశంలోగాని, చెత్త బండిలో గాని వేయాలి కాని, భవనం పైకి తీసుకువెళ్లి అంటించడం ఏంటి అని పలువురు గుసగుసలాడారు. ఇట్టి విషయం పై వచ్చిన అనుమానాలను అధికారులు నివృత్తి చేయవలసిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కళాశాలలో ప్రకృతి, సైన్స్‌పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** శుక్రవారం రోజున గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రకృతిని, వైజ్ఞానిక దృక్పథాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే అంశాల పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకృతి ప్రజాకవి జయరాజు, మరియు విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్, గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, అమ్మ నేత్ర అవయవదాన ప్రోత్సాహక సంఘం నేత ఈశ్వర లింగం పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథి జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాలని ఈ భూమండలం మీద సకల జీవరాశి మనుగడ సాధించాలంటే గాలి నీరు అందరికీ అవసరమని అవి నేడు కలుషితమవుతున్నాయని మానవులు విచ్చలవిడిగా యంత్రాల వాడకం వల్ల, అనేక రకాల ఫ్యాక్టరీల వల్ల మరియు పంటలలో ఎరువులు మరియు రసాయనాలు వాడకం వల్ల, ప్లాస్టిక్ వినియోగం వల్ల, మానవుడు సృష్టించే వ్యర్థాల వల్ల గాలి నీరు ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాత్ర కోఆర్డినేటర్ టిపిటిఎల్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ విజయ్ కుమార్, విజ్ఞాన్ దర్శిని రాష్ట్ర అధ్యక్షులు ఆదం రాజు, విజ్ఞాన దర్శిని నాయకురాలు శోభారాణి ,విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అలీ ,యువజన సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి సురేష్, గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ జే రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## యువతీ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణానికి చెందిన 33 సంవత్సరాల యువతికి తీవ్రమైన కడుపు నొప్పి తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక పేషెంట్ కు పరీక్షలు జరపగా పేషెంట్ కు ఎడమ వైపు అండాశయంలో దేర్మయుడు సిస్ట్ ఉందని గుర్తించి. వెంటనే ఆ మహిళకు అధునాతన పద్ధతిలో డాక్టర్ అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోప్ పద్ధతిలో అత్యవసర శస్త్ర చికిత్స చేసి ఆ సిస్ట్ ను తీసివేసి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కె శ్రీధర్ తెలిపారు.ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అమర సింహా రెడ్డి, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక మరియు డాక్టర్ స్వాతి. ఈ సర్జరీ చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను, ఆర్థో సేవలు ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్‌ను కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కొంగు బంగారం కొమురన్న జాతర!

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఆనకట్ట సమీపాన మూర్మూర్‌లో శ్రీ మూర్మూర్ కొమురన్న జాతర గత 66 ఏళ్లుగా వైభవంగా జరుగుతోంది. మహా శివరాత్రి పర్వదినం అనంతరం జరిగే ఈ జాతరకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి భక్తులు, శివసత్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఈనెల 27 నుంచి 4 రోజులపాటు కొమురన్న జాతర నిర్వహిస్తున్నట్లు, మూర్మూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహంతోపాటు గణపతి, సుబ్రహ్మణ్య, కేతమ్మ, మేడలమ్మ, శివనందీశ్వర, ముత్యాల పోచమ్మ, మదన పోచమ్మ, గంగాదేవి, రేణుకా ఎల్లమ్మ విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్టాపనలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీకొమురన్న జాతర మల్లిఖార్జున దేవస్థాన ఆహ్వాన కమిటి కార్యనిర్వాహకులు గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు. తమ కోర్కెలు తీర్చే కొంగు బంగారం కొమురన్న జాతరగా భక్తులు పిలుచుకునే ఈ జాతరను మూర్మూర్‌కు చెందిన వాక్సిద్ధి గోపు కొమురయ్య పేరిటా అతని అయిదుగురు కుమారులు గోపు పోచయ్య యాదవ్, గోపు బొర్రయ్య యాదవ్, గోపు మల్లయ్య యాదవ్, గోపు చంద్రయ్య యాదవ్, గోపు అయిలయ్య యాదవ్‌లు ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. కొమురన్న నిర్యాణం పొందినచోటే శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయాన్ని నిర్మించి ప్రతియేటా జాతరను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద మూర్మూర్ పాత గ్రామం ముంపునకు గురవడంతో శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయాన్ని తిరిగి నూతనంగా నిర్మించారు. గోదావరిఖని ఆర్‌టిసి బస్టాండు నుంచి జాతర జరిగే ప్రదేశం వరకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించినట్లు, జాతర జరిగే ప్రదేశంలో భక్తులకు విడిది, తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించినట్లు గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు. శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన, కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ నేపథ్యంలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద తేది 25022026 నుండి 18032026 వరకు ప్రతిరోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమల్లో ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. **అమలులో ఉండే నిబంధనలు:** ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడవద్దని,నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద సంచరించరాదనీ,పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలనీ సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో శుక్రవారం గ్రామ సర్పంచ్ కపిల్ల శంకర్ అధ్యక్షతన రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు.రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవామృతం, బీజామృతం, ఆవుపేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ , కృషి సఖీలు అనూష,గంగజల, సేంద్రీయ ఆదర్శ రైతు సూత్రం కరుణాకర్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని రామన్నగ్రామం లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ అర్చకులు పవన్ శర్మ చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ చేశారు.ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించడం అభినందనీయమన్నారు. వీలైనంత తొందరగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వేణు , ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డు భూమయ్య,ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి , నాయకులు గుడిసె రమేష్ ,బుర్ల మల్లేశం,వెంకటేశం , లచ్చిరెడ్డి , బత్తుల సురేష్ , రాజిరెడ్డి , మహేందర్ రెడ్డి , ముత్తయ్య ,శ్రీను , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో అడ్డుగా ఉన్న చెత్తాచెదారం తొలగింపు

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** చీకోడు గ్రామం లో మల్లన్న సాగర్ నీటి కాలువలో నీళ్లు రాకుండా అడ్డుగా ఉన్నటువంటి పూడిక , చెట్లను సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు జేసీబీ ద్వారా తీసి వేయించారు. త్వరగా మల్లన్న సాగర్ నీళ్లు వచ్చి వరి పంటలకు అందే విధంగా అధికారితో సర్పంచ్ మాట్లాడరు . ఈ కార్యక్రమంలో , ఉపసర్పంచ్ ఆస రంజిత్, వార్డు మెంబర్ బనక నాగరాజ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి కౌన్సిలర్ కానుక

**ప్రజాపక్షం/ధర్మపురి :** తనవార్డు పరిధిలో జరిగే ఆడబిడ్డల పెళ్లికి మేనమామ కానుకగా రూ.5016 అందిస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చిన కౌన్సిలర్ శుక్రవారం హామీని నిలుపుకుంటూ సదరు మొత్తాన్ని కానుకగా అందించి ఆదర్శంగా నిలిచారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చీపిరిశెట్టి రాజేష్ బరిలో నిలిచారు.ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ తమ వార్డులో ఏ అమ్మాయి వివాహం జరిగినా తనవంతుగా రూ.5016 పెళ్లికట్నంగా అందిస్తానని ప్రకటించాడు. గెలిచాక తన హామీ నిలుపుకుంటూ శుక్రవారం 13వ వార్డులోని లింగం హర్షిణి వివాహం జరగ్గా కౌన్సిలర్ రాజేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రకటించిన పెళ్లికట్నం అందించారు.